

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 30 నవంబర్ 2025 7 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి


### కాంగ్రెస్ చేసిన అభివృద్ధి.... మా అభ్యర్థుల

# గెలుపుకు పునాది

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కాంగ్రెస్ బలపరిచిన నలుగురు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పునాది అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులే పోటీ చేసేందుకు కరువయ్యారని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండలంలో4 గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ప్రతిపక్షాలకు అభ్యర్థులు కరువు అయ్యారన్నారు.మాచరెడ్డి మండలం వెనుక తండాలో ఏకగ్రీవంగా (మిగతా 2లో)



### బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే

# కఠిన చర్యలు

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## - రాష్ట్ర ఎన్నికల సంఘం నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరైనా బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. అందరూ ఐకమత్యంగా ఉంటూ, సమిష్టి నిర్ణయం ద్వారా సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అది ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు.అయితే అందుకు భిన్నంగా డబ్బుల ప్రలోభాలు చూపి,భయ భ్రాంతులకు గురి చేసి బలవంతంగా ఏకగ్రీవాలు చేయించే ప్రయత్నాలను ఎంత మాత్రం ఉపేక్షించమని స్పష్టం చేశారు. ఇది ఎన్నికల వ్యవస్థకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టు అని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిందని అన్నారు. ఈ తరహా సంప్రదాయానికి చరమగీతం పాడుతూ, స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏకగ్రీవాల విషయంలో నూతన నియమ నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.ఏకగ్రీవ ఎన్నిక అని నిర్ధారణ చేయడానికి ముందు "తప్పనిసరి ధృవీకరణ" విధానాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. ఏకగ్రీవాల వెనుక ఎలాంటి అంశాలు దాగి ఉన్నాయి అన్నది పరిశీలించేందుకు మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తామని, పోటీలో మిగిలి ఉన్న ఏకైక అభ్యర్థితో పాటు, పోటీ నుండి తప్పుకున్న అభ్యర్థుల నుండి లిఖిత పూర్వకంగా డిక్లరేషన్ తీసుకోవడం జరుగుతుందన్నారు. తమను ఎవరూ బెదరించలేదని పోటీ నుండి వైదొలగిన వారు, తాను ఎవరినీ బలవంత పెట్టలేదని పోటీలో మిగిలిన ఏకైక అభ్యర్థి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వాటిని జిల్లా ఎన్నికల అథారిటీ క్షుణ్ణంగా పరిశీలించి, సమిష్టి నిర్ణయంతో ఏకగ్రీవం (మిగతా 2లో)

### యువతకు ప్రేరణగా నిలచి

# మరెన్నో విజయాలు సాధించాలి

## - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణకు చెందిన యువ పర్వతారోహకుడు భుక్య యశ్వంత్ అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఎత్తైన శిఖరం మౌంట్ గోరిచెన్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఎత్తైన శిఖరం మౌంట్ రియో పూర్గిల్, అలాగే అస్సాం, మణిపూర్, మిజోరామ్ రాష్ట్రాల ఎత్తైన శిఖరాలను విజయవంతంగా అధిరోహించాడు.ఈ విజయాల అనంతరం ఆయన అధిరోహించిన శిఖరాలపై తీసిన ప్రత్యేక ఫోటోలను కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కి అందజేశాడు.యశ్వంత్ ఈ పర్వతారోహణలో భారత త్రివర్ణ పతాకంతో పాటు జిల్లా ఎస్పీ ఫోటోను కూడా శిఖరంపై ప్రదర్శించి, ప్రజల భద్రత కోసం ఎస్పీ చేస్తున్న నిస్వార్థ సేవ, సమాజం పట్ల ఉన్న అంకితభావానికి గౌరవం తెలిపాడు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర యశ్వంత్‌ను అభినందిస్తూ,యువతకు ప్రేరణగా నిలిచే ఈ విజయాలు అత్యంత ప్రశంసనీయమైనవి. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని శిఖరాలను అధిరోహించి దేశానికి గౌరవం తీసుకురావాలి" అని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యశ్వంత్ భవిష్యత్తులో ఇంకా ఎత్తైన ,కఠినమైన శిఖరాలను అధిరోహించాలని ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.యశ్వంత్ ఇప్పటివరకు మౌంట్ కిలిమంజారో (ఆఫ్రికా), మౌంట్ ఎల్బ్రస్ (రష్యా), మౌంట్ కోసియస్కో (ఆస్ట్రేలియా), కాంగ్ యాట్సే II, యూనామ్, ఎవరెస్ట్ బేస్ క్యాంప్ తదితర అనేక ఎత్తైన శిఖరాలను విజయవంతంగా అధిరోహించాడు. ప్రపంచంలోని ఏడు ఖండాల్లోని అత్యున్నత శిఖరాలను అధిరోహించడం ఆయన ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా ఎస్పీ ఆయన నమ్మిన అందిస్తూ జీవితంలో మరిన్ని లక్ష్యాలను చేదించాలని ఆకాంక్షించాడు.

### వరి కొనుగోలు కేంద్రాన్ని

# సందర్శించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మండలంలోని మండలంలోనిచిన్న మల్లారెడ్డి లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించినారు.జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం సందర్శించారు.వరి కొనుగోలు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు ను వేగవంతం చేయాలని, అవసరమైన టార్పాలిన్ షీట్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని,రోజువారీగా ఎన్ని క్వింటాళ్ల వరి లోడింగ్ జరుగుతున్నది అన్న దాని పై పర్యవేక్షణ పెంచాలని ఐకెపి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.వరి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, dm శ్రీకాంత్, ఏపీఎం మెప్మా శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్పిరిట్..."దీక్ష దివస్"

**సూర్య కామారెడ్డి టౌన్**



సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, హన్మంతు షిండే, జాజల సురేందర్‌లు పాల్గొన్నారు. సభా వేదిక వద్ద టిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో డిప్యూటీ స్పీకర్, శాసన సభ సభ్యత్వానికి రాజీనామచేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. 14 ఏళ్లు పోరాటం చేసి కేంద్రం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రెండు సార్లు అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అభివృద్ధి చేసి దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఆధ్వర్యంలో వరి పంట సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా లక్షలాది ఎకరాలు సస్యశ్యామలంగా మారాయని, అమలుకు సాధ్యం హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. మళ్ళీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేసే వరకు ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభ్యర్థులతో కిటకిటలాడిన నామినేషన్ కేంద్రాలు

**సూర్య బోధన్**

సాలూర మండలం సాలంపాడ్‌లో రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ చివరి రోజుతో వేగం అందుకుంది. శనివారం ఉదయం నుంచే నామినేషన్ కేంద్రంలో అభ్యర్థుల రద్దీ పెరిగి, ప్రాంతం ఎన్నికల హెూరాతో కిక్కిరిసిపోయింది. సర్పంచ్, వార్డు సభ్య స్థానాలకు పోటీ చేసేందుకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు. సాలురా క్యాంప్, కుమ్మన్పల్లి, కొప్పర్తి, జాడి జమాల్పూర్, సాలంపాడ్, సాలంపాడు క్యాంప్ గ్రామాల నుంచి అభ్యర్థులు బృందాలుగా చేరుకుని నామినేషన్ పత్రాలు సమర్పించారు. అభ్యర్థుల రాకపోకలు పెరగడంతో నామినేషన్ కేంద్రం వద్ద అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి పత్రాల స్వీకరణ ప్రక్రియను వేగవంతం చేశారు. అవసరమైన ధృవీకరణ, పత్రాల పరిశీలన వంటి



కార్యక్రమాలను విభాగాల వారీగా నిర్వహించి పారదర్శకతను కాపాడారు. అభ్యర్థులు సమర్పించిన పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో అధికారులు జాగ్రత్తగా తనిఖీ చేశారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి లోపాలు జరగకుండా ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేశారు. ఇక భద్రతా ఏర్పాట్ల విషయంలో పోలీసులు అదనపు బలగాలను మోహరించి కేంద్రం పరిసరాలను కఠినంగా పర్యవేక్షించారు. అభ్యర్థుల అనుచరులు పెద్ద సంఖ్యలో రావడంతో రాకపోకలు పెరిగినప్పటికీ, పోలీసులు ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా నిరంతర గస్తీ నిర్వహించారు. అభ్యర్థులు ఈ ఎన్నికల ద్వారా గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని, శుభ్రత, రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి ముఖ్య సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు కూడా తమ తమ గ్రామాల అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నామినేషన్ కేంద్రానికి తరలి రావడం రాజకీయ ఉత్సాహాన్ని పెంచింది. మొత్తం మీద, సాలంపాడ్‌లో నామినేషన్ ప్రక్రియ పూర్తిగా శాంతియుతంగా, సజావుగా సాగి గ్రామ పంచాయతీ ఎన్నికలకు మంచి ప్రారంభం లభించినట్టు అధికారులు పేర్కొన్నారు.

## ప్రపంచంలో చదువు ఒకటే అజ్ఞానాన్ని తొలగిస్తుంది

**సూర్య : నాగిరెడ్డిపేట్**



ప్రపంచంలో చదువు ఒక్కటే మనుషుల్లో ఉన్న అజ్ఞానాన్ని తొలగిస్తుందని తెలంగాణ జాతీయ మానహ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నవోదయ సిద్ధార్థ అన్నారు. శనివారం మండల కేంద్రం గోపాల్ పేట్ లోని కేరళ పాఠశాలను జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిటీ నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, జాతీయ మన హక్కుల సంస్థ మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల జిమ్మి, విద్యార్థులు నవోదయ సిద్ధార్థ కు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో నవోదయ సిద్ధార్థ పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాఠశాలలో కులమతాలకతీతంగాకలిసికట్టుగా సోదరాభావంతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ఉన్నత చదువులు చదివి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సామాజిక దృక్పథంతో ఆలోచించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి. మోహన్ రావు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బోరంచ సాయిలు, మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల జిమ్మి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డా. బొర్రాన్ బాబురావు, మేడ్చల్ కార్యదర్శి వికాస్, గ్రేటర్ హైదరాబాద్ సెక్రటరీ ఫణి కుమార్ నాయుడు, వివిధ జిల్లాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భాస్కర్ రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున చేరికలు

**సూర్య బాన్సువాడరూరల్**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం వర్ని మండలం కూనిపూర్ గ్రామానికి చెందిన పలువురు సీనియర్ బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీకి చెందిన వర్ని మండల ప్రముఖ నాయకులు శివ, నవీన్ రెడ్డి, సతీష్, దత్తు, మహేందర్ రెడ్డి, బాలు, ప్రవీణ్ గౌడ్, శేఖర్, గోవుర్ నరేష్ తదితరులు పోచారం భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమమే పార్టీ లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కొత్త నాయకుల రాక శక్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ డాక్టర్ రాజారెడ్డి, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ అభ్యర్థి గిరి సాయిలు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణరెడ్డి, వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బాలెట్ బాక్సులు పరిశీలన

**సూర్య బోధన్**



గ్రామపంచాయతీ ఎన్నికల సంద ర్భంగా ఉపయోగించే బ్యా లెట్ బాక్సులను జిల్లా ఎన్నికల అబ్జర్వర్ శ్యాం ప్రసాద్ లాల్ పరిశీలించారు. శనివారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో ఉంచిన బ్యాలెట్ బాక్సులను తహసిల్దార్ విట్టల్‌తో కలిసి పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా తగినన్ని బ్యాలెట్ బాక్సులను అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని సంఘం గ్రామంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ పత్రాలు నింపడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అభ్యర్థులకు వివరించారు.

## ఎన్నికల సందర్భంగా ఎల్లారెడ్డి మండలంలో వాహన తనిఖీ..!

**- గిర్ధవార్ శ్రీనివాస్**

**సూర్యఎల్లారెడ్డి**




సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అక్ర మంగా నగదు తరలింపును అరికట్టేందుకు అధికారులు అప్రమత్తమ య్యారు. ఈ క్రమంలో ఎల్లారెడ్డి పర్యవేక్షణలో రెవెన్యూ ఇన్స్పెక్టర్(గిర్ధవార్) శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తో కలిసి ఎల్లారెడ్డ మండలంలోని ఆయా రోడ్లపై వాహనాల తనిఖీలు చేపట్టారు. రెవెన్యూ పోలీసు అధికారుల సమాచారం మేరకు.. ఎవరైనా అక్రమంగా డబ్బులు తరలిస్తే చట్ట ప్రకారం వెంటనే సీజ్ చేస్తాం అని తెలిపారు. తనిఖీల సమయంలో రెండు చౌరస్తాల వద్ద చెకోపోస్టులు ఏర్పాటు చేసి, కార్లు, బైకులు, ఆటోలు, గూడ్స్ వాహనాలను అధికారులు వివరంగా పరిశీలించారు. ప్రజలకు ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

**సూర్య బాల్కొండ**




శనివారం రోజున పోలీసులు పెట్రోలింగ్ వాహనాలను తనిఖీ చేశారు. ముప్కాల్ మండలంలోనీ శేట్పల్లి పెద్దవాగు లో నుండి వే బిల్లు ఎటువంటి అనుమతులు లేకుండా బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామ శివారులో ఇసుకను దొంగ రవాణా చేస్తున్న శేట్పల్లి గ్రామానికి చెందిన బబ్బురి నరేష్, దానికి సహరిస్తున్న గురిజాల నరసయ్యను ట్రాక్టర్ ను సిజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శైలెందర్ తెలిపారు. ఇకమీదట కూడా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కె శైలెందర్ హెచ్చరించారు.

## కాంగ్రెస్ చేసిన అభివృద్ధి మా అభ్యర్థుల గెలుపుకు పునాది

(మొదటి పేజి తరువాయి)

సర్పంచుగా కేలోతుపద్మ స్వామి, మాచారెడ్డి మండలం ఎల్లంపేట గ్రామంలో మారు పాక అంజమ్మ, లక్ష్మీ రాజ్యం,అంకిరెడ్డిపల్లి తాండ లో సర్పంచ్ గా బానోతు శ్రీరామ్, బోడగుట్ట తండా లో సర్పంచ్ గామాలోత్ సంతోష్ ఏకగ్రీవంగా గ్రామస్తుల ఎన్నుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ పదవులను ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ప్రభుత్వం రూ. 10 లక్షలు ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. ఎంపీ నిధుల నుండి కాంగ్రెస్ పార్టీ ఎస్ డి ఎఫ్, నా నీధుల నుండి అదనంగా పది లక్షల రూపాయలు గ్రామాల అభివృద్ధికి అందిస్తాము అన్నారు. కామారెడ్డి నియోజకవర్గం 80శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి మా అభ్యర్థుల గెలుపుకు పునాది అని అన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కామారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి రూ. 3కోట్ల 25 లక్షలు నియోజకవర్గానికి సంబంధించి చెక్కులను అందజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మూడో విడత అందిస్తున్నా మన్నారు. మహిళలకు నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామనీ తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నా మన్నారు. ప్రతి కుటుంబానికి సన్న బియ్యం మరియు 500 కే గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది. మహిళలకు పెట్రోల్ బంకులు కేటాయిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ కారంగుల అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మ దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, దోమకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజి తరువాయి)

అయ్యిందని నిర్ధారణ చేసుకుని నో అబ్జెక్షన్ లెటర్ ఇస్తారని, ఆ తరువాతే ఏకగ్రీవ ఎన్నిక ఫలితాన్ని ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో ఎక్కడైనా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఏకగ్రీవం చేసినట్లు నిర్ధారణ జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సదరు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం రద్దు చేసే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఎన్నిక, ప్రతి గెలుపు ప్రజల అభిప్రాయాన్ని నిజాయితీగా ప్రతిబింబించేలా ప్రజాస్వామ్య పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు.

## హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీ దేవి శనివారం నిజామాబాద్ కు విచ్చేసిన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహం వద్ద హైకోర్టు న్యాయమూర్తిని, జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, కలెక్టర్, పోలీస్ కమిషనర్లతో హైకోర్టు న్యాయమూర్తి అతిథి గృహంలో కొద్దిసేపు భేటీ అయ్యారు. అంతకు ముందు హైకోర్టు జడ్జి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

## నేటి నుంచి 2వ,విడత నామినేషన్లు

**సూర్య మాక్లూర్**




మాక్లూర్ మండల వ్యాప్తంగా నేటి నుండి 2వ,తేదీ వరకు 2వ,దశ సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సందర్భంగా పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. 26 గ్రామ పంచాయతీలకు గాను అమ్రాద్, మదన్ పల్లి,చిక్లీ, గొట్టుముక్కల, మాదాపూర్, మాక్లూర్,మామిడిపల్లి గ్రామాలు నామినేషన్ సెంటర్లుగా అధికారులు గుర్తించారు.

## అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా

# అవగాహన ర్యాలీ పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**సూర్య కామారెడ్డి**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి మరియు విమెన్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ డబ్ల్యూ ఓ ఆర్ డి ఎన్జీఓ సంయుక్త ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం సందర్బంగా నేడు జిల్లా కోర్టు సముదాయంనుండి ఒక అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ CH.V.R.R వరప్రసాద్ గారు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఛైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి,అయన మాట్లాడుతూ "మహిళలపై హింస నిర్మూలన కోసం ప్రతి కుటుంబం, ప్రతి సంస్థ మరియు సమాజం మొత్తం బాధ్యతతో ముందుకు రావాలి. హింసకు గురైన ప్రతి మహిళ న్యాయ సహాయం పొందేలా న్యాయ సేవా సంస్థలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి. చట్టపరమైన రక్షణతో పాటు




సామాజిక అవగాహన పెరిగినప్పుడే మహిళలపై హింస పూర్తిగా తగ్గుతుంది" అని తెలిపారు. పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ర్యాలీ కార్యక్రమాన్ని కార్యదర్శి Ms.T. నాగరాణి గారు అందరిని సమన్వయము చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె కార్యక్రమ నిర్వహణలో సక్రమ పర్యవేక్షణ చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి డాక్టర్ సుమలత గారు, జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి శ్రీ కె. సుధాకర్ గారు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి శ్రీమతి దీక్షా WORD మానిటరింగ్ కోఆర్డినేటర్ సోలంకీ రాణి, రమేష్ వారి సిబ్బంది, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్, కామారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, డి డబ్ల్యు ఓ సూపరింటెండెంట్ అరుణ్ డి డబ్ల్యు ఓభాస్కర్, కామారెడ్డి టౌన్ సీఐ నరేష్, అడ్వకేట్ శాబానా బేగం, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, కామారెడ్డి జిల్లా కోర్టు మెప్మాపరిపాలన అధికారి మంథ్య, సూపరింటెండెంట్లు జే. భుజంగరావు మరియు వెంకట్ రెడ్డి, డి ఎల్ ఎస్ ఏ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, డి ఎల్ ఎస్ ఏ డి ఎల్ ఎస్ ఏ సిబ్బంది, ఎన్జీఓలు, పారా లీగల్ వాలంటీర్లు, కమ్యూనిటీ మిడియేషన్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం ప్రాజెక్టుపై,జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై

# మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

**సూర్య ఇందూరు**

కాళేశ్వరం ప్రాజెక్టుపై అనవసర అబద్ధపు వ్యాఖ్యలు చేస్తున్న నిజామాబాద్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి, మాజీమంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ మాజీమంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇష్టానుసారంగా తమ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై అసత్యపు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తెలంగాణ జాగృతి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అవంతి కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో ఏ ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదన్న తమ అధ్యక్షురాలు కవిత చేసినా వ్యాఖ్యలు ముమ్మాటికి వాస్తవమని ఆయన అన్నారు. 2021 ఏప్రిల్ 22న కొండ పోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాంసాగర్ కు గోదావరి నీరు చేరాయని,కేవలం ఆ సంవత్సరం యాసంగి




సీజన్ పంటలను కాపాడేందుకు మాత్రమే ఆ నీటిని ఉపయోగించారని ఆయన అన్నారు.ఆ తర్వాత ఎప్పుడు కూడా కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజామాబాద్ వరకు నీటిని తరలించాల్సిన అవసరం రాలేదని ఆయన అన్నారు.ఇక 2023 జూలైలో ఎస్ ఆర్ ఎస్ పి పునరుజీవం ప్రాజెక్టు ద్వారా 2.50ఎగువ ప్రాంతం పిఎంసిల నీటిని ఎస్సారెస్పీ లోకి ఎత్తిపోయడం జరిగిందని,ఆ తర్వాత ఎగువ ప్రాంతం నుంచి వరదరావడంతో ఎత్తిపోసిన నీళ్లతో పాటు వరద నీళ్లు స్పెల్ వే గేట్ల ద్వారా గోదావరి లోకి ఎల్లంపల్లి,సుందిళ్ళ, అన్నారం,మేడిగడ్డ బ్యారేజ్ లను దాటుకుని బంగాళాఖాతంలోకి చేరింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మరి శ్రీరాంసాగర్ ను కాళేశ్వరం నీళ్లతో నింపామన్న ప్రశాంత్ రెడ్డి మాటలు ఎలా నిజమవుతాయని వారు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద నిజామాబాద్ జిల్లాలో 1,86,262 ఎకరాలు ప్రతిపాదించారని,ఈ ప్యాకేజీ ద్వారా 20,21,21 ఏ ప్యాకేజీ ప్యాకేజీ 22 కింద వీటిలో ఎకరానికి కూడా నీరు రాలేదని ఆయన అన్నారు.ఎస్సారెస్పీ పునరుజ్జీవం ఇరిగేషన్ ప్రాజెక్టు ఇరిగేషన్ చరిత్రలోనే అత్యంత అవినీతి ప్రాజెక్టు అని విమర్శించారు. 1,067 కోట్లతో కేవలం నాలుగేళ్లలోనే 2000 కోట్లకు చేరిందని అన్నారు.ఇక తమ జాగృతి అధ్యక్షురాలు బీ ఆర్ ఎస్ పార్టీలో ఉన్నప్పుడు ఆమె అడుగులకు మడుగులొత్తిన జీవన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి ప్రస్తుతం ఆమె పార్టీలో లేదని ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఇలా వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ జాగృతి నాయకులు ఊరుకునే ప్రసక్తే లేదని విమర్శించారు.

## బీజేపి పార్టీలో పలువురు చేరిక

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు బీజేపి పార్టీలో చేరారని బీజేపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ తెలిపారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బీజేపి పార్టీ కార్యాలయంలో బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, రాష్ట్రనాయకులు పైడి ఎల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి,సమక్షంలో పోల్కంపేట్ గ్రామానికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు మేక మల్లేశం,మంగళి నరేష్,తలారి రాజు,తలారి నాగరాజు,బొల్లారం అంజయ్య, బొల్లారం వెంకటి, మహంకాళి రాజు,బీజేపి పార్టీలో చేరారు. వారికి బీజేపి నాయకులు పార్టీ కండువా కప్పి బీజేపి పార్టీలోకి ఆహ్వానించారు.మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి బీజేపి పార్టీలో చేరడం జరిగిందని వారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యదర్శి రవిందర్ రావ్,మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు,అసెంబ్లీ కన్వీనర్ లింగరావ్, జిల్లా ఉపాధ్యక్షలు దేవేందర్,రాజమోహన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ బాలకిషన్,లింగంపేట్ బిజెవైఎం మండల అధ్యక్షుడు రజినీకాంత్, మండల ప్రధానకార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్,బీజేపి నాయకులు వడ్ల ఎల్లేషం,తిరుమల నరేష్,దాసరి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రూపురేఖలు మార్చిన వ్యక్తి కేసీఆర్

**- జీవన్ రెడ్డి**

**సూర్య ఇందూరు**



తెలంగాణ రాష్ట్ర రూపురేఖలు మార్చిన వ్యక్తి కేసీఆర్ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని అమరు వీరుల పార్కులో స్థూపానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.2009 నవంబర్ 29న కేసీఆర్ నిరాహార దీక్ష కు కూర్చుంటే పోలీసులు ఖమ్మం జైలుకు తరలించారని. అక్కడి నుంచి ఆయన మొదలు పెట్టిన పోరాటంతో డిసెంబర్ 9న ప్రత్యేక రాష్ట్ర ప్రకటన వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో నిలిచి పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా,మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మాజీ జడ్పీఛైర్మన్ విఠల్ రావు,ఆయేషా ఫాతిమా,మాజీ మేయర్ నీతూకిరణ్, ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన మాజీ సర్పంచ్ సతీమణి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి శనివారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి సతీమణి సరిత నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ప్రస్తుతం పట్టణంలో ఎన్నో సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని, పట్టణ అభివృద్ధి కోసం తన సతీమణి సరితకు పట్టణ ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పించాలని కోరారు. పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సరిత చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయన అనుచరులు పాల్గొన్నారు

## పెద్ద గుండవెల్లి ఎల్లమ్మ ఆశీస్సులు పొందిన చట్టం సీఈఓ సిరిగాధ ప్రసాద్

**- ఘనమైన దర్శనం, ప్రత్యేక పూజలు**

**సూర్య ఇందూర్**



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని అత్యంత పవిత్రమైన పెద్దగుండవెల్లి ఎల్లమ్మ అమ్మవారి ఆలయాన్ని శుక్రవారం రోజున చట్టం దినపత్రిక సీఈఓ సిరిగాద ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. భక్తి, శ్రద్ధలతో అమ్మవా రిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ మహేష్, సిరిగాద ప్రసాద్ కుటుంబానికి అమ్మవారి చిత్రప టాన్ని అందించి, శాలువాతో సత్కరించారు. సీఈఓ ప్రసాద్ కుటుంబంపై ఎల్లప్పుడూ ఎల్లమ్మ అమ్మవారి కటాక్ష వీక్షణలు ఉండాలని చైర్మన్ మహేష్ ఆకాంక్షించారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు

# కంజార గురుకుల విద్యార్థినీలు

**సూర్య మోపాల్**



మోపాల్ మండలం కంజర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు బి కుర్మబాయి, జి.శ్రావణి మరియు బి మీనాక్షి జిల్లా స్థాయి లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా తమ విద్యార్థినుల విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ జి విజయలలిత హర్షం వ్యక్తం చేస్తూ తమ విద్యార్థినులు అన్ని రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నందుకు తమకు సంతోషంగా ఉందని, విద్యార్థుల ప్రతిభను చక్కగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా వారు అభినందించడం జరిగింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని కళాశాల ఎస్ వి పి రూపాని, జె వి పి సునీత, సైన్స్ టీచర్లు రాజేశ్వరి, రజనీ, వాణి విద్యార్థులను అభినందించడం జరిగింది.

## నిజామాబాద్ నగరంలో ముసుగు దొంగల హల్చల్

**సూర్య ఇందూరు**




నిజామాబాద్ నగరంలో ముసుగు దొంగలు హల్చల్ సృష్టించారు. నగరంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని గంగస్థాన్ ఫేజ్-1లో ఓ అపార్ట్మెంట్లో శుక్రవారం తెల్లవారు జామున ఇద్దరు దొంగలు ముసుగు ధరించి ప్రవేశించారు. అపార్ట్మెంట్లోని పై అంతస్తులో సంచరించారు.దొంగలు తిరుగుతున్న వీడియో అపార్ట్మెంట్లోని సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.దేనిపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి దొంగతన జరగలేదని తెలిపారు.అలాగే శుక్రవారం మూడవ టౌన్ పరిధిలో వీరే చోరికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఈ మేరకు దుండగుల కోరకు సీసీ కెమెరాల ద్వారా విచారణ చేస్తున్నారని తెలిపారు.

# కామారెడ్డి డివిజన్ లోని తపస్ నూతన మండల అధ్యక్ష , కార్యదర్శులుగా నియామకం

**- పుల్గం రాఘవరెడ్డి జిల్లా అధ్యక్షులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో తపస్ నూతన మండల అధ్యక్ష కార్యదర్శులుగా శనివారం రోజున జిల్లా ఎన్నికల అధికారిగా తపస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి , మానేపు రవీంద్రనాథ్ ఆర్య గారి ఆధ్వర్యంలో కామారెడ్డి డివిజన్లోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శుల ను నియమిస్తూ వారి చేత ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు అయినటువంటి పులగం రాఘవరెడ్డి, భూనేకర్ సంతోష్ ల సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను విన్నవిస్తూ టెట్ నిర్వహణ లో సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన నూతన PRC వెంటనే ఇంప్లిమెంట్ చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేస్తూ తీర్మానించడం జరిగింది. అదేవిధంగా నూతనంగా నియమింపబడినటువంటి మండల




అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వారి వారి మండలాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించి పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చే క్రమంలో వీరందరూ కూడా ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి ప్రధాన కార్యదర్శి భూనేకర్ సంతోష్ రాష్ట్ర బాధ్యులు రవీంద్రనాథ్ జిల్లా బాధ్యులు లక్ష్మీపతి ఆంజనేయులు, రాజశేఖర్ అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ క్రింది వారిని మండల అధ్యక్ష కార్యదర్శులుగా నియమించారు. కామారెడ్డి మండల అధ్యక్ష కార్యదర్శులుగా తగిలేపల్లి భాస్కర్, జంగం శశిధర్ గార్లను, బిక్నూర్ మండలం అధ్యక్ష కార్యదర్శులుగా రాజు మరియు శ్రీనివాస్ గౌడ్ లను, తాడ్వాయి మండల అధ్యక్ష కార్యదర్శులుగా గజల్ రమేష్ పెద్దపాటి దత్తాచార్యులను..,దోమకొండ అధ్యక్ష కార్యదర్శులుగా పోచయ్య వెంకటేశులను, బీబీపేట మండల అధ్యక్ష కార్యదర్శులుగా ప్రభాకర్ మరియు నరేష్ లను, రామారెడ్డి మండల అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాస్ గౌడ్ మరియు ఆంజనేయులను. సదాశివ నగర్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా గంగ నరసయ్య మరియు సతీష్ లను. రాజంపేట మండల అధ్యక్ష కార్యదర్శులుగా సంతోష్ మారుతి లను.పాల్వంచ మండల అధ్యక్ష కార్యదర్శులుగా పవన్ కుమార్ మరియు మల్లేష్ లను. మాచారెడ్డి మండల అధ్యక్ష కార్యదర్శులుగా సత్యనారాయణ మరియు శ్యామ్ గౌడ్ లను. లింగంపేట్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా సంతోష్ కుమార్ మరియు ప్రవీణ్ గార్లను. గాంధారి మండల అధ్యక్ష కార్యదర్శులుగా ప్రవీణ్ కుమార్ మరియు స్వామి గార్లను నియమిస్తూ ఉత్తర్వులను విడుదల చేయడం జరిగింది.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో సమస్యలపై క్రెడా దృష్టి

**- తక్షణమే స్పందించిన క్రెడ అధ్యక్షులు**

**- 30 చేర్స్, 10 సిమెంట్ బల్ల కుర్చీల క్రెడ నుండి సహాయం**

**సూర్య కామారెడ్డి టౌన్**



క్రెడా సంఘ సర్వ సభ్యుల కు తెలి యజేయు నది ఏమనగా నూతనం గా ప్రారంభమైన కామారెడ్డి “సబ్ రిజిస్టర్ కార్యాల యం” ఈరోజు సందర్శిం చడం జరిగింది క్రెడా అధ్యక్షులు గణగోని లక్ష్మీ నర్సా గౌడ్ గారు సబ్ రిజిస్టర్ గారికి రిజిస్ట్రేషన్ కి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి త్రాగునీరు మరియు కూర్చోవడానికి కుర్చీలను ఉంచాలని కోరారు.. గత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎన్నో ఇబ్బంది లను ఎదుర్కొన్నామని తెలియజేశారు.. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.. క్రెడా ప్రధాన కార్యదర్శి రామ్ చందర్ నాయక్, కోశాధికారి రాజలింగం, ఉపాధ్యక్షులు బంగారు దేవదాస్, మాజీ ఉపాధ్యక్షులు దేవసేన పటేల్, ప్రేమ్ నాయక్ , క్రెడా కార్యవర్గం రాధా కిషన్ రెడ్డి శంకర్ గౌడ్ రమేష్ గౌడ్, రాజ్ కుమార్, సంజీవరెడ్డి ,సతీష్ గుప్తా, కిరణ్ రెడ్డి, , శ్రీధర్, నిట్టు నారాయణరావు ,ప్రేమ్ నాయక్, శ్రీను మరియు క్రెడా సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు తొర్లికొండ క్రీడాకారుడు బానోత్ రాజు

**సూర్య ఇందూరు**



గత నెల 29 న సాంఘిక సంక్షేమ పాఠశాల ఆర్మూర్ క్రీడా మైదానంలో జరిగిన జిల్లా సాఫ్ట్ బాల్ సీనియర్ పురుషుల జట్టు ఎంపిక లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థి బిభానోత్ రాజుకి పాల్గొని చక్కని ప్రతిభగనపరిచి జిల్లా జట్టుకు ఎంపికై ఈనెల 28 నుండి 30 వరకు ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ఇచ్చోడ క్రీడామైదానం ఆదిలాబాద్ జిల్లా లో జరుగుతున్న రాష్ట్ర 12వ సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్గంటి గంగా మోహన్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారుడిని భానోత్ రాజు ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్, తొర్లికొండ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రోళ్ల గంగాధర్, కార్యదర్శి చిక్కాల భూమేశ్వర్, పాఠ శాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, డా నరసింహారా వు,సునీత, మాలతి, కృష్ణ, గౌతమి మరియు ఓఎస్ శేఖర్ లు అభినందించారు.

## రాష్ట్రానికి దశ దిశ మార్చింది కేసీఆర్

**- మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**

**సూర్య బాన్సువాడ రూరల్**



తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశ మార్చిన ఘనత కేసీఆర్ కు మాత్రమే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నా రు. 16 ఏళ్ళ క్రితం నవంబర్ 29న తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడు నినాదం తో దీక్ష దివస్ ప్రారంభమైన రోజు అని గుర్తు చేశారు. దీక్షా దివస్ సంద ర్భంగా శనివారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అంతకు ముందు బీఆర్ఎస్ కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ లేదని, తెలంగాణ ఉద్యమా నికి ఊపిరి పోశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ ం మళ్లీ రావా లని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లార ని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం పాలనలో అన్ని రకాలుగా విఫలమైందని ధ్వజమెత్తా రు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అమలు కాని హామీలన్నీ ఇచ్చి ప్రస్తుత ం చేతులె త్తేసిందని అన్నారు. కేసీఆర్ బాన్సువాడకు ఇచ్చినన్ని నిధులు ఏ నియోజకవర్గానికి ఇవ్వలేదని తెలిపారు .రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2.50 లక్షల కోట్లు అప్పులు చేసిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు అంజి రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్, మోచి గణేష్, సాయిబాబా, రమేష్ యాదవ్, నాయిని మొగులయ్య, బోడ చందర్, శివ సూరి,గౌస్ పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిగా బండి చంద్రకళ రాములు నామినేషన్ దాఖలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి భారతీయ జన తా పార్టీ అభ్యర్థిగా బండి చంద్రకళ రాములు శనివారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. అలా గే పార్టీ తరపున అన్ని వార్డులకు బిజెపి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మాజీ సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకుడు బండి రాములు మాట్లాడుతూ గతంలో సర్పంచ్ గా, సొసైటీ చైర్మన్ గా పట్టణానికి తనవంతుగా ఎన్నో సేవలు చేశానని, పట్టణాన్ని మరింత అభి వృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సహకారంతో మాజీ ఎంపీటీసీ బండి చంద్రకళ సర్పంచిగా నామినేషన్ వేసినట్లు, పట్టణ ప్రజలు తమకు ఒకసారి అవకా శం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టే ప్రతి ఆరోగ్య కార్యక్రమాలను ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి విజయవంతం చేయాలని, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దివ్య సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నవంబర్ నెలకు సంబంధించిన నెలవారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా నెలలో నిర్వహించిన ఆరోగ్య కార్యక్రమాల వివరాలను, పిల్లలకు అందించిన టీకాల వివరాలను ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఏడు ఆరోగ్య ఉప కేంద్రాల ఏఎన్ఎంలు హేమలత, మాధవి, యాదమ్మ, మంజుల, స్వరూప, శ్యామల,యశోద, శ్యామల, హెల్త్ అసిస్టెంట్ సతీష్ ఉన్నారు

## పట్టణ ప్రజలు చదువుకున్న వారికి అవకాశం ఇవ్వాలి

**సూర్య- బిక్కనూర్**



పట్టణ ప్రజలు మూస రాజకీయాలను పక్కనపెట్టి పట్టణ అభివృద్ధి కోసం చదువుకున్న వారికి అవకాశం కల్పించాలని, సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి చెప్పారు. శనివారం మండల కేంద్ర సర్పంచ్ స్థానానికి తన సతీమణి మైత్రి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ హయ్య ర్ ఎడ్యుకేషన్ చదువుకున్న మైత్రికి పట్టణ ప్రజలు ఒకసారి అవకాశం కల్పిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని, ఇప్పటి వరకు డబ్బులు,మద్యం పంపిణీ చేసి ప్రజలను ప్రలోభాలు పెట్టి పట్టణం అభివృద్ధి చెందకుండా విరోధకులుగా ఉన్న వారికి ఈసారి అవకాశం ఇవ్వకుండా పట్టణ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మైత్రికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థులు

**సూర్య- బిక్కనూర్**



సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని గుర్జకుంట, ర్యాగట్లపల్లి గ్రామాల బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో శనివారం పార్టీ సీనియర్ నాయకులు నామినేషన్ దాఖలు చేశారు.గుర్జకుంట సర్పం చ్ స్థానానికి సీనియర్ నాయకుడు కందడి రమేష్ రెడ్డి,,ర్యాగట్లపల్లి సర్పంచ్ స్థానానికి పార్టీ సీనియర్ నాయ కుడు నీలం రెడ్డి సతీమణి భాగ్య నామినేషన్ దాఖలు చేశారు. అలాగే రెండు గ్రామాల వార్డు సభ్యులకు పార్టీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆశీస్సులతో తమ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మల్లారెడ్డి రెండు గ్రామాల పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జోరుగా నామినేషన్లను దాఖలు చేసిన అభ్యర్థులు

**సూర్య రెంజల్**



మండలంలో జోరుగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో సర్పంచ్ అభ్యర్థులు భారీగానే నామినేషన్లను దాఖలు చేసేందుకు బారులు తీరినట్లు మండల ఎన్నిక ల పర్యవేక్షణ అధికారి ఎంఈఓ ఆంజనేయులు తెలిపారు. రెంజల్ మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ స్థానాలకు మరియు వార్డు సభ్యులకు స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల ఆర్వో అధికారులు తెలిపారు. అలాగే వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున సర్పంచ, వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియను మండల తాహసిల్దార్ శ్రవణ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి కమలాకర్, ఎస్సై చంద్రమోహన్ పర్యవేక్షణ చేపట్టారు. మండలంలోని ఐదు నామినేషన్ల సెంటర్ వద్ద ఎన్నికల సిబ్బంది తోపాటు, పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

**- డిసిసి అధ్యక్షుడు కాటిపల్లి నాగేష్ రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పల్లె పల్లెల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని డిసిసి అధ్యక్షుడు కాటిపల్లి నగేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని గంగస్థాన్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అత్యంత ధనిక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పెట్టి ప్రజలకు మోయలేని భారాన్ని మిగిల్చారని ఆయన అన్నారు అయినా కూడా అభివృద్ధిలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుండి జిల్లా స్థాయి



నేతల వరకు శ్రమించి కష్టపడి పనిచేసే జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేవేయడానికి కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అందరం కలిసి పనిచేస్తేనే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలు గెలవడం సులభతరం అవుతుందని అన్నారు. అదేవిధంగా డిసెంబర్ ఒకటిన జిల్లా కేంద్రం లోని లక్ష్మీ కళ్యాణం మండపంలో తన ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సుదర్శన్ రెడ్డి, ఆయన తెలిపారు. మొదటగా మాధవ్ నగర్ సాయిబాబా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడి నుండి ర్యాలీగా వచ్చి నగరంలోని లక్ష్మీ కళ్యాణం మండపం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇతర నాయకులు సమక్షంలో తన ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నూడా చైర్మన్ కేశవేణు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముప్పగం గారెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శేఖర్ గౌడ్,విపుల్ గౌడ్,తిరుపతి, సంతోష్,జావిద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**




జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి మరియు ఉమెన్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (WORD) ఎన్జీఓ సంయుక్త ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా నేడు జిల్లా కోర్టు సముదాయంనుండి ఒక అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ CH.V.R.R వరప్రసాద్ గారు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఛైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి,అయన మాట్లాడుతూ "మహిళలపై హింస నిర్మూలన కోసం ప్రతి కుటుంబం, ప్రతి సంస్థ మరియు సమాజం మొత్తం బాధ్యతతో ముందుకు రావాలి. హింసకు గురైన ప్రతి మహిళ న్యాయ సహాయం పొందేలా న్యాయ సేవా సంస్థలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి. చట్టపరమైన రక్షణతో పాటు సామాజిక అవగాహన పెరిగినప్పుడే మహిళల పై హింస పూర్తిగా తగ్గుతుంది" అని తెలిపారు. పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ర్యాలీ కార్యక్రమాన్ని కార్యదర్శి Ms.T. నాగరాణి గారు అందరిని సమన్వయము చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె కార్యక్రమ నిర్వహణలో సక్రమ పర్యవేక్షణ చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి డాక్టర్ సుమలత గారు, జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి శ్రీ కె. సుధాకర్ గారు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి శ్రీమతి దీక్షా గారు, WORD మానిటరింగ్ కోఆర్డినేటర్ సోలంకీ రాణి, రమేష్ మరియు వారి సిబ్బంది, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్, కామారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల గారు, DWO సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్, కామారెడ్డి టౌన్ సీఐ నరేష్, అడ్వకేట్ శాబానా బేగం, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, MEPMA రిసోర్స్ పర్సన్స్, కామారెడ్డి జిల్లా కోర్టు పరిపాలన అధికారి మంథ్య, సూపరింటెండెంట్లు జే. భుజంగరావు మరియు వెంకట్ రెడ్డి, DLSA సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, DLSA సిబ్బంది, ఎన్జీఓలు, పారా లీగల్ వాలంటీర్లు, కమ్యూనిటీ మిడియేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య కామారెడ్డి టౌన్**



శనివారం రోజున కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో దర్శపు శివరాజు గారి కుమారుడు దర్శపు సుధాకర్ మరియు అతని 90 గొర్రెలు రైలు ప్రమాదంలో మరణించడంతో BRS మాజీ ఎమ్మెల్యే శ్రీ గంప గోవర్ధన్ గారు వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కాసర్ల స్వామి ,కృష్ణాజి రావు, నీలం రాజలింగం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 14 ఏళ్ల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్

**- మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



దీక్షా దివస్ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జాజాల సురేందర్, హన్మంతు షిండే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్ కే ముజీబుద్దీన్ లు పాల్గొన్నారు. సభా వేదిక వద్ద టిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో డిప్యూటీ స్పీకర్, శాసన సభ సభ్యత్వానికి రాజీనామ చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. 14 ఏళ్లు పోరాటం చేసి కేంద్రం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రెండు సార్లు అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అభివృద్ధి చేసి దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఆధ్వర్యంలో వరి పంట సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా లక్షలాది ఎకరాలు సస్యశ్యామలంగా మారాయని, అమలుకు సాధ్యం హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. మళ్ళీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేసే వరకు ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరావు షిండే, జాజాల సురేందర్ జిల్లా పార్టీ అధ్యక్షులు ముజీబుద్దిన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన సామాజిక సేవకుడు

**సూర్య- బిక్కనూర్**



బిక్కనూర్ పట్టణంలోని 14వ వార్డ్ సభ్యుడిగా సామాజిక సేవకుడు, ఎన్ఆర్ఐ పెద్దబచ్చాగారి జ్ఞానప్రకాశ్ రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. తన అనుచరు లతో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని ఇప్పటివరకు తన సొంత నిధులతో ఎంతో అభివృద్ధి చేశానని, మరింత అభివృద్ధి కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు, పట్టణ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్టిగిని శంకర్, డప్పు రవి తదితరులు ఉన్నారు.

## లింకులపై క్లిక్ చేయొద్దు

**సూర్య మోపాల్**

రోజు రోజుకు ఆన్ లైన్ మోసాలు పెరిగి పోయిన నేపత్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియని లింకులపై క్లిక్ చేయకపోవడం మంచిదని ఖలీల్ వాడి శాఖ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వై. పవన్ కుమార్ పేర్కొన్నారు. కంజర పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా చైల్డ్ సేఫ్టీ అండ్ సెక్యులరిటీలో భాగంగా ఆన్ లైన్ సేఫ్టీ పై అవగహన కల్పించారు. ఆన్ లైన్ మోసాలు, సైబర్ బెదిరింపులు నుంచి ఎలా రక్షించుకోవాలో వివరించారు. ప్రిన్సిపాల్ విజయలలిత, ఉపాధ్యాయినులు ఎస్వీపీ రూపానీ, జీవీపి సునీత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని పెద్దయ్యపల్లి గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కమలవ్వ అనారోగ్యంతో ఇటీవల కన్నుమూయగా, ఆమె అంత్యక్రియల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తరపున రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని రైతుబంధు మండల కన్వీనర్ జూకంటి మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందించారు. కమలవ్వ సేవలను స్మరించుకుంటూ గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

**సూర్య మోపాల్**

మోపాల్ గ్రామానికి చెందిన జక్కు దేవయ్య (74) ఈ నెల 17న తన పొలములో గడ్డికి నిప్పు పెట్టారు. ప్రమాదవాశాత్తు మంటలు అంటుకొని గాయపడ్డారు. నగరంలో ఓ ఆసుపత్రిలో చికిత్స పిందుతూ మృతి చెందినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. మృతిడి కుమారుడు సతీష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నామినేషన్ పత్రాలను క్షుణంగా పర్శిలించాలి

**-డిఎల్పివో సురేందర్**

**సూర్య,లింగంపేట్**



సర్పంచ్, వార్డ్ మెంబెర్ ల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పత్రాలను క్షుణంగా పర్శిలించాలని డిఎల్పివో సురేందర్ రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఆర్వో,ఎఆర్వో లకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారికి అవగాహన కల్పించి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. నామినేషన్ పత్రాలు సరిగా లేకపోతే తిరస్కరించాలన్నారు. అనంతరం నామినేషన్ ల పత్రాలు అందజేశారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండ నామినేషన్ పత్రాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో నరేష్, ఎంపివో మాలహరి,సూపర్డెంట్ పవన్,రిటర్కింగ్, అసిస్టెంట్ రిటర్కింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన మైనార్టీ మహిళ

**సూర్య- బిక్కనూర్**

సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా బిక్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ స్థానానికి మండలంలోని సీనియర్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ సలాం సతీమణి షబానా బేగం శనివారం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వర్గాల ఆశీస్సులతో సర్పంచిగా పోటీ చేస్తున్నట్లు, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పార్టీలకతీతంగా తమకు ఒకసారి అవకాశం కల్పించాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన అనుచరులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకుంటున్న

## -ఎన్ఆర్ఐ కాజ సునీల్ చౌదరి

**సూర్య,బీర్కూర్**

బాల్యం నుండి చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవడానికి ఎన్నారై కాజా సునీల్ చౌదరి ముందుకు వచ్చారు. బీర్కూరు మండలం వెంకటప్పయ్య క్యాంపుకు చెందిన సునీల్ చౌదరి వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. తాను చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక రూపంలో అభివృద్ధి పరచాలని తాపత్రయంలో తన స్నేహితుడైన రాధాకృష్ణ ద్వారా తెలుసుకొని మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ పాఠశాలలో 10 కంప్యూటర్లను విద్యార్థుల కొరకు చైతన్య సారథి అనే ట్రస్టు ద్వారా పంపిణీ చేసి పాఠశాలలో కంప్యూటర్ ఇన్ స్ట్రక్టర్ ని నియమించి విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడానికి ముందుకు వచ్చారు. అంతేకాకుండా మండలంలోని కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలకు తన స్వంత నిధులతో రెండు లక్షల రూపాయలతో పిల్లలకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్లు, స్పోర్ట్స్ డ్రెస్ లతోపాటు ఫర్నిచర్ ను అందించి గొప్ప దాతృతాన్ని చాటుకున్నారు. 8 సంవత్సరాల క్రితం కంప్యూటర్ విద్యను పాఠశాలలో





ప్రవేశపెట్టి అప్పటినుండి విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ విద్యను అందిస్తున్నారు. ఈ ఆధునిక ప్రపంచంలో పిల్లలకు కంప్యూటర్ విద్య నేర్పించాలని దృఢ సంకల్పముతో గవర్నమెంట్ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కొరకు సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చానని ఆయన తెలిపారు.

**చైతన్య సారథి ట్రస్ట్ ద్వారా ఉచిత కంప్యూటర్ విద్య.**

8 సంవత్సరాల క్రితం అమెరికాలో స్థిరపడిన ప్రవాస భారతీయులందరూ కలిసి చైతన్య సారథి ట్రస్టును ఏర్పాటు చేసి రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ మరియు ఆంధ్ర ఉమ్మడి రాష్ట్రంలో గవర్నమెంట్ పాఠశాలలో సుమారు 50 పాఠశాలలో ఉచితంగా కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టి కంప్యూటర్ ఇన్ స్ట్రక్టర్ లను నియమించి వారికి నెల నెల వేతనాలను అందిస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే బీర్కూరు మండలానికి చెందిన ఎన్నారై పాఠశాలను అభివృద్ధి చేస్తున్నాడు. ఈ చైతన్య సారథి ట్రస్టు ద్వారా ఎంతోమంది విద్యార్థులు కంప్యూటర్ విద్యను పొందుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సునీల్ చౌదరి పాఠశాలను సందర్శించి పిల్లలకు మానసిక భావోద్వేగాలు, సాంస్కృతిక విలువలు, నైతిక విలువలను గూర్చి చక్కగా వివరించారు. కంప్యూటర్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచి టువంటి విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఎన్నారై సునీల్ చౌదరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం పూలమాల , శాలువాతో ఘనంగా సన్మానించా రు. అనంతరం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు రాధాకృష్ణ మాట్లాడుతూ మా బాల్య మిత్రుడు అయినటువంటి సునీల్ చౌదరి అంతర్జాతీయ స్థాయిలో ఎదగడం మాకు ఎంతో గొప్ప గర్వకారణం అని చిన్నప్పటినుండి డాక్టర్ అవ్వాలని కలలతో తన కలను సాకారం చేసుకొని ఎంతో మంది పేద పిల్లల కోసం తన ఆశయాలను అందించాలని గొప్ప మానవత్వం చాటుతున్నాడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకన్న పాఠశాల ఉపాధ్యాయులు ప్రసన్న లత, క్యా కయ్య, శివరాం, సంజీవరెడ్డి, రామాంజనేయులు, మల్లిశ్వరి,రవంతి,స్వప్న, విశ్రాంత ఉపాధ్యాయుడు మేకల విట్టల్ తదితరులు ఉన్నారు.

## నామినేషన్లు కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి...!

**- ఎంపీడీవో తాహెరా బేగం**

**- ఎంపీ ఓ అతినారపు ప్రకాష్**

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండల పరిధిలో సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికలకు సంబంధించి న ప్రక్రియ సిద్ధం చేసిన 8 నామినేషన్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి అయినట్లు శనివారం ఎంపీడీఓ తహేర బేగం, ఎంపీ ఓ అతినారపు ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన నాటినుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలకు, 246 వార్డులకు సంబంధించి నామినేషన్లు స్వీకరించడానికి 8 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపీడీవో కార్యాల యంలో ఏర్పాటు చేసిన 2 నామినేషన్ కేంద్రాలతో పాటు లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ, వెల్లుట్ల గ్రామపంచాయతీ, రుద్రారం గ్రామపంచాయతీ, బిక్కనూరు గ్రామపంచాయతీ, తిమ్మారెడ్డి గ్రామపంచాయతీ, మత్తమాల గ్రామపంచాయతీ కేంద్రాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయం త్రం 5 గంటల వరకు మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

**సూర్య ఇందూర్**



గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాం ప్రసాద్ లాల్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శనివారం సందర్శించారు. మోస్రా, చందూర్, వర్ని సత్యనారాయణపురం, బోధన్ మండలం సంగెం గ్రామ పంచాయతీలలో కొనసాగిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నామ పత్రాలు స్వీకరిస్తున్న తీరును గమనించి, పలు వివరాలు అడిగి తెలుసుకు న్నారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. అబ్జర్వర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## రెండవ విడత నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య ఇందూర్**



గ్రామ పంచాయతీ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో బోధన్ డివిజన్ లోని పది మండలాలు, నిజామాబాద్ డివిజన్ లోని నవీపేట మండలం కలుపుకుని 11 మండలాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ శనివారం సాయంత్రం నాటితో సజావుగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 30 నుండి డిసెంబర్ 02వ తేదీ వరకు రెండవ విడతగా నిజామాబాద్ డివిజన్ లోని ధర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్, సిరికొండ మండలాలతో పాటు ఆర్మూర్ డివిజన్ లోని జాక్రాన్పల్లి మండలాల పరిధిలోని 196 సర్పంచ్ స్థానాలకు, 1760 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామపత్రాలు దాఖలు చేయవచ్చని, డిసెంబర్ 02 చివరి తేదీ అని కలెక్టర్ సూచించారు. అన్ని కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచామని అన్నారు. ఎన్నికల నియమావళిని విధిగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కోరారు.

## పల్లెల్లో మొదలైన ఎన్నికల వేడి..!

**- నేటితో ముగిసిన మొదటి విడత ఎన్నికల నామినేషన్లు**

**కామారెడ్డి**




కామారెడ్డి జిల్లాలో మొదటి విడతలో భాగంగా సర్పంచు ల ఎన్నికల నామినేషన్లు నేటి తో ముగిసి పల్లెలన్నీ ఎన్నికల వేడితో ఉన్నాయి. కామారెడ్డి మండల గ్రామాలన్నీ సర్పం చులు వార్డ్ మెంబర్లు నామినేషన్లు వేసి కొందరు పార్టీలతో మరికొందరు స్వతంత్రంగా ఇంకొందరు గ్రూపులతో ముందుకు వెళుతూ గ్రామాలలో ఓటర్లను తమ ఆధీనంలోకి తెచ్చుకునే ప్రయత్నంలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు.

## నేడు "అయ్యప్ప మహా పడిపూజ "

**- విబూస్ వెంచర్ వారి ఆధ్వర్యంలో**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో లింగాపూర్ శివారులోని శ్రీవారి వెంచర్ను ఆనుకొని ఉన్నటువంటి విబూస్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజను నేడు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉన్ని కృష్ణన్ నంబూద్రి, గంగవరం ఆంజనేయ శర్మ, అయ్యప్ప టెంపుల్ పూజారి సుస్మిత్ శర్మ, విబూస్ ప్రతినిధులు విక్రమ్ రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డిలో మునుపెన్నడు ఒక కంపెనీ చేత ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిర్వహించలేదని అయ్యప్ప భక్తుల సహాయంతో కామారెడ్డి వాసుల సహకారంతో మా యొక్క వెంచర్లో బ్రహ్మాండంగా అయ్యప్ప మహా పడిపూజ నిర్వహిస్తున్నామని కామారెడ్డి నలుమూలల నుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు హాజరవుతున్నారని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు.

## సర్వేయర్ ఇన్స్పెక్టర్ (ఏ.డి) శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయం

**-మాజీ జడ్పిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి**

**సూర్య నాగిరెడ్డి పేట్**



మెదక్ జిల్లాలో సర్వేయర్ ఇన్స్పెక్టర్ (ఏ.డి) గా పనిచేస్తున్న శ్రీనివాస్ శనివారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ జడ్పిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, "గతంలో కామారెడ్డి జిల్లాలో ఏడు సంవత్సరాలపాటు ప్రజాసేవలో అనన్య సామాన్యమైన కృషి చేసిన అధికారి శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయమైనవి. మెదక్ బదిలీపై వచ్చి ఇక్కడ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతాయుతంగా పనిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు" అని అభినం దించారు. పదవీవిరమణ సందర్భంగా శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులకు శాలువాతో ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చిన్న మల్లారెడ్డి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.శనివారం జిల్లా కేంద్రం లోని చిన్న మల్లారెడ్డి గ్రామ పంచాయితి కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు.జిల్లాలో మొదటి విడత నామినేషన్ ప్రక్రియ ఈ రోజుతో ముగియనున్న నేపథ్యంలో, శనివారం జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ నేటితో 29వ తేదీతో మొదటి విడత ముగియనున్నదని అన్నారు. 30వ తేదిన స్క్రూటినీ నిర్వహించడం జరుగుతుందన్నారు. నామినేషన్ కోసం వచ్చే అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి క్రమబద్ధంగా స్వీకరించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కార్యాలయంలో తగిన వసతులు ఏర్పాటు చేయాలని సంబంధించిన సిబ్బందికి సూచనలు చేశారు.ఎన్నికల నిర్వహణలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సర్పంచ్, వార్డు స్థానాల కొరకు నిర్వహిస్తున్న ఎన్నికలను ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. అనంతరం నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించి అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ dlpo శ్రీనివాస్, mro జనార్ధన్, తదితరులు ఉన్నారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

## - ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓ శిక్షణలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓలకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులపై పునఃశ్చరణ కల్పించేందుకు శనివారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగరూకతతో నిర్వర్తించాల్సి ఉంటుందని, నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించవచ్చని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ తరగతుల్లో సూచించే అంశాలను శ్రద్ధగా విని ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరువాల్సి ఉందని, ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటించాలని. అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షర క్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. వెంటదివెంట రోజువారీ రిపోర్టులను పంపించాలని, అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు "నోటా" సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పిదాలను తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు, డీఎల్పీఓ శ్రీనివాస్, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ 16వ దీక్షా దివస్ కార్యక్రమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



16వ దీక్షా దివస్ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ మార్కు ఫెడ్ చైర్మన్ లోక బాబు రెడ్డి, మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, డీసీఎంస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలోనే కాదు, భారత రాజకీయాల్లో ఒక మహత్తర మలుపు అని పేర్కొన్నారు.ఆ దీక్ష ప్రజల్లో పెరిగిన తెలంగాణ ఆత్మగౌరవ జ్వాలను మరింతగా రగిలించి, సమూహ స్ఫూర్తిని పెంచి, చివరికి తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం కోసం తన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని, వారి ఆశయాలను నెరవేర్చడం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో పాటే ఉండి పనిచేస్తుందని అన్నారు. 16 సంవత్సరాలు గడిచినా, తెలంగాణ కోసం చేసిన ఆ దీక్షా స్ఫూర్తి మరింతగా పెరిగిందని, అదే భావంతో ప్రజాసేవను కొనసాగించడం తమ బాధ్యత అని తెలిపారు. గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని,అమరవీరుల ఆశయాలను నెరవేర్చడానికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ వారోత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. శనివారం ఈ వారోత్చవాల్లో భాగంగా వివిధ సంఘాల కు జిల్లా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యము వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి రాజ్యాంగం పుస్తకాన్ని కానుక గా ఇవ్వాలన్నారు. కుటుంబం ను యూనిట్ గా తీసుకొని తల్లి దండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహన కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన అవగాహన చైతన్య ము కలిగించాలన్నారు. ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు రాజ్యాంగం ను పాఠ్యంశముగా ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, మైనారిటీ నేతలు ఎం. డి. యాకూబ్, పుత్రయ్య, మహిళా జేఏ సీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, సీనియర్ సిటిజన్స్ కమిటీ జిల్లా మెంబర్ పబ్బా శివానందం, విద్యార్థి జేఏ సి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి, యువజన జేఏ సీ జిల్లా నేతలు కూసరి అనిల్ కుమార్,పంబాల రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సందర్భంగా ప్రజావాణిలో మార్పులు

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ లోని 25 వ నంబర్ (ప్రజావాణి మిని సమావేశ మందిరం) లో దరఖాస్తులు స్వీకరణజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.ప్రతీ సోమవారం నిర్వహించేప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఈ కార్యక్రమంలో కొన్ని మార్పులు చేయడం జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.సంబంధిత అధికారులందరూ ఎన్నికల విధుల్లో పాల్గొనాల్సి ఉండటం వల్ల, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ తాత్కాలిక మార్పులు చేపట్టినట్లు తెలిపారు. దీనికనుగుణంగా 2025 డిసెంబర్ 1, 8, 15 తేదీల సోమవారాల్లో, ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను కలెక్టరేట్ లోని ప్రజావాణి మిని సమావేశ మందిరంలో స్వీకరించబడతాయని కలెక్టర్ వెల్లడించారు.గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణతో పాటు ప్రజల సమస్యలను కూడా సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలు, వినతులను నిర్ణీత తేదీలలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# కరపత్రం ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని చేనేత సంఘ ఆవరణలో శనివారం మార్కండేయ స్వామి మాల ధారణ పోస్టర్ ను పద్మశాలి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి పురోహిత సంఘం మార్కండేయ స్వామి, మాలధారణ దీక్ష గురు స్వామి మార్గదర్శకులు, పద్మ కులరత్న చిలుక నరసప్ప మాట్లాడుతూ... మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకొని డిసెంబర్ 10 నుండి 21 వరకు పద్మశాలీలు మాలలు వేసుకొని దీక్షను విరివింప చేయాలని అన్నారు. దీక్షలు స్త్రీలు, పురుషులు, వయసు బేధం లేకుండా అన్ని కులంలో భక్తిపరులు వేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్, ఉపాధ్యక్షుడు వేముల యాదగిరి, సబ్బని రాజేంద్రం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, ముసం వెంకన్న, ఇప్పలపల్లి చంద్రశేఖర్, కుడికాల సాయి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల అక్రమ ఫీజులు వసూలుపై చర్యలు తీసుకోవాలి

## - ఎబివిపి జిల్లా కన్వీనర్ పూసల విష్ణు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ వాగేశ్వరి ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్‌లో ఫ్రీ సీట్లు పొందిన పాలిటెక్నిక్ విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నందుకు నిరసనగా విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఎబివిపి ధర్నా నిర్వహించింది.ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడుతూ, అడ్మిషన్ సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ వర్తిస్తుందని చెప్పి, జాయినింగ్ తర్వాత ఫ్రీ%-%మెరిట్ విద్యార్థులపై ఫీజుల కోసం ఒత్తిడి తెస్తున్న కళాశాల యాజమాన్యం తక్షణమే అక్రమ వసూళ్లు ఆపాలని డిమాండ్ చేశారు. ఫీజులు కట్టకపోతే మిడ్ ఎగ్జామ్స్‌కు అనుమతి ఇవ్వమన్న ధోరణి విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోందన్నారు. జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇదే పరిస్థితి నెలకొన్నందున జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చిప్ప యోగేష్, సంయుక్త కార్యదర్శులు ఆకాష్, ప్రశాంత్, ఉపాధ్యక్షులు ప్రదీప్, రాహుల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిస్పెన్సరీ ని తనిఖీ చేసిన సిఎంఓఏ డా.కిరణ్ రాజ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 సెంటినరీకాలనీ డిస్పెన్సరీని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిస్పెన్సరి ని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. అన్ని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఇంచార్జ్ స్టాఫ్ నర్స్ దుబ్బాక జ్యోతి రెడ్డి, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 3 నుండి 5 వరకు సర్పంచ్ వార్డు మెంబర్ల నామినేషన్ల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల మూడోదశ నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 3 నుండి 5 వరకు, ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని మండల ఎంపీ డీవో రాజేశ్వరరావు తెలియజేశారు. నామినేషన్‌ల ఉపసంహరణ డిసెం బర్ 9 నాడు ఉంటుందని, ఎన్ని కలు డిసెంబర్ 17 నాడు ఉదయం 7 గంటల నుండి మధ్యా హ్నం 1 వరకు జరుగుతాయని, అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ మొదలుపెట్టి ఫలితాలను కూడా విడుదల చేస్తామన్నారు. కావున నామినేషన్లు వేయదలచిన అభ్యర్థులు సంబం ధిత ధ్రువపత్రాలతో రాగలరని కోరుచున్నారు.